క్లుప్తంగా

5న జాతీయ లోక్ అదాలత్


బి.లక్ష్మీనారాయణ

నరసాపురం: జూలై 5న నరసాపురం కోర్టు సముదాయంలో జరగనున్న జాతీయ లోక్అదాలత్‌ను విజయవంతం చేయాలని నరసాపురం పదో అదనపు జిల్లా కోర్టు ఇన్‌చార్జ్ జడ్జి, భీమవరం పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి డాక్టర్ బి.లక్ష్మీనారాయణ కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. రాజీ చేసుకోదగిన అన్ని కేసులను ఈ అదాలత్ ద్వారా సులభంగా పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. కక్షిదారుల్లో అవగాహన కల్పించి, వీలైనన్ని ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా పోలీసులు, న్యాయవాదులు సహకరించాలని తెలిపారు. కేసులు రాజీ చేసుకోవడం ద్వారా సమయం, డబ్బు ఆదా అవుతాయని వివరించారు. రాజీ మార్గమే రాజమర్గమని కక్షిదారులు గుర్తించాలని సూచించారు.

నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

నరసాపురం రూరల్: స్థానిక మండలపరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ మైలాబత్తుల సోని అధ్యక్షతన బుధవారం నిర్వహిస్తామని ఎంపీడీఓ గాదిరాజు రామకృష్ణంరాజు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. మండలపరిషత్ సమావేశ మందిరంలో మధ్యా హ్నం రెండు గంటలకు జరిగే సర్వసభ్య సమావేశంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు విధిగా హాజరుకావాలని కోరారు.

కార్మిక సమ్మెను విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న రాజారామ్మోహన్ రాయ్

పాలకొల్లు సెంట్రల్: కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కార్పొరేట్ శక్తుల కోసం కేంద్ర ప్రభుత్వం నీరుగారుస్తుందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కె రాజారామ్మోహన్ రాయ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని మహిళా సంఘం భవన్‌లో సత్తింశెట్టి పురుషోత్తం అధ్యక్షతన మండల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజారామ్మోహన్‌రాయ్ మాట్లాడుతూ కార్మికుల హక్కులు కాపాడుకోవడానికి జూలై 9న నిర్వహించే జాతీయ కార్మిక సమ్మెను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జవ్వాది శ్రీనివాసరావు, దేవ సుధాకర్, సిహెచ్ లక్ష్మీ శ్రీదేవి, గుబ్బల సత్యానారాయణ, వీరవల్లి సత్యనారాయణ, రెడ్డి అప్పారావు, ఇరగరపు రాజు, ఝాన్సీ పద్మావతి, ముత్యాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సందీప్‌కు అభినందనలు


సందీప్‌ను అభినందిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

యలమంచిలి: ఏనుగువానిలంక గ్రామానికి చెందిన మాజీ వలంటీర్ పాలపర్తి సందీప్ వైఎస్సార్ సీపీ వలంటీర్స్ వింగ్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా మంగళవారం ఆయనకు వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ ఉమామహేశ్వరరావు శాలువా కప్పి, పూలమాల వేసి అభినందించారు. గత ఎన్నికల్లో వలంటీర్‌గా రాజీనామా చేసి పార్టీ కోసం కష్టపడి పని చేసిన సందీప్ ఈ పదవికి పూర్తి అర్హుడని ఆయన కొనియాడారు. జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి దేవ రాజేష్, పార్టీ సీనియర్ నాయకులు మామిడి శెట్టి చిట్టిబాబు, వీరా మల్లికార్జునుడు, డి బాబురావు తదితరులు సందీప్‌ను అభినందించారు.

ప్రైవేట్ వాహనాలతో ఇబ్బందులు

నరసాపురం: పట్టణంలోని రైల్వేస్టేషన్‌రోడ్‌లో ఇష్టానుసారం ప్రైవేట్ వాహనాలు నిలిపి ఉంచడంతో ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. రైల్వే స్టేషన్‌రోడ్‌లో ఇటీవల కాలంలో రద్దీ బాగా పెరిగింది. పాలకొల్లు రోడ్ విపరీతమైన రద్దీతో ఉండటంతో, చాలా మంది ప్రత్యామ్నాయంగా ఈ రోడ్డులో ప్రయాణిస్తున్నారు. ఇటీవల స్టేషన్ పక్క నుంచి సరిపల్లి మీదుగా బైపాస్ కూడా నిర్మించారు. దీంతో రద్దీ బాగా పెరిగింది. అయితే ఈ రోడ్‌లో ప్రైవేట్ బస్సులు, రొయ్యల కంపెనీలకు సంబంధించిన ఇతర ప్రైవేట్ వాహనాలను ఇరువైపులా నిలిపి ఉంచుతున్నారు. దీంతో ట్రాఫిక్ సమస్య మరింత జఠిలం అవతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలిపి ఉంచకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

విద్యార్థినికి పుస్తకాల అందజేత

పాలకొల్లు సెంట్రల్: స్థానిక వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో 7వ తరగతి విద్యార్థినికి పుస్తకాలు పంపిణీ చేశారు. మంగళవారం ఓ ప్రైవేటు వ్యాపార సంస్థ వద్ద ప్రతిభావంతురాలైన విద్యార్థిని మానెం లాస్యకు రూ. 8 వేలు విలువ చేసే పాఠ్య పుస్తకాలు క్లబ్ అధ్యక్షులు తటవర్తి సుధాకరరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పీర్ సాహెబ్, పోతుల ఉమాశంకర్రావు, మానెం బసవరాజు పాల్గొన్నారు.

చదువుకొనాల్సిందేనా?

- కార్పొరేట్ స్కూళ్ల మోజులో తల్లిదండ్రులు
- జూన్ వస్తుందంటే హడలిపోతున్న మధ్యతరగతి కుటుంబాలు


ఓ ప్రైవేటు పాఠశాలలో విక్రయానికి సిద్ధంగా ఉన్న పుస్తకాలు

పాలకొల్లు సెంట్రల్: ప్రస్తుతం వేసవి సెలవులు ముగియడంతో పాఠశాలలు తిరిగి ప్రారంభయ్యాయి. అయితే తల్లిదండ్రులకు మాత్రం చదువు కొనే కష్టాలు మొదలయ్యాయి. జూన్ నెల వస్తుందంటే కంగారు వస్తుందని తల్లిదండ్రులు బెంబేలెత్తిపోతున్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా తయారు చేయించారు. అప్పట్లో ప్రభుత్వం పాఠశాలల్లో తమ పిల్లలను జాయిన్ చేయడానికి మధ్యతరగతి కుటుంబాలతో పాటు ఉన్నత కుటుంబాల తల్లిదండ్రులు పోటీ పడ్డారు. ఒకానొక సమయంలో పాలకొల్లు పట్టణంలో ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో సీట్లు లేవు అని బోర్డు పెట్టిన సందర్భాలు ఉండడం గమనార్హం. దాంతో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు సైతం మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి వారి భరోసా మాది అంటూ ఇంటింటి ప్రచారం కూడా చేయడం మొదలు పెట్టారు. కొందరు తల్లిదండ్రులు ఎంత కష్టపడైనా తమ పిల్లలను కార్పొరేట్ పాఠశాలల్లో చదివించాలనే ఉద్దేశంతో ఎంతో శ్రమించి ఉన్నదంతా కూడబెట్టి పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చదివిస్తున్నారు. స్థానికంగా ఉండే కొన్ని ప్రైవేటు పాఠశాలల్లో ఎవరో ఒకరితో సిఫార్సులు చేయించుకుని ఫీజులు తగ్గించుకుని తమ పిల్లలను చదివించుకుంటున్నారు. అదే బ్రాండెడ్ ఉన్న కార్పొరేట్ పాఠశాలలు అయితే ఎవరు చెప్పినా సరే నిర్మొహమాటంగా తగ్గించలేమని చెపుతున్నారు. తల్లిదండ్రులు కూడా వాళ్లు చెప్పారు..వీళ్లు చెప్పారని బ్రాండెడ్ పాఠశాలకే ప్రాధాన్యతనిస్తున్నారు. కానీ ఆ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం మాత్రం పరిగణలోకి తీసుకోకపోవడం గమనార్హం. కొన్ని సందర్భాల్లో బ్రాండెడ్ కార్పొరేట్ స్కూళ్ల కన్నా ప్రభుత్వ పాఠశాలలు, స్థానికంగా ఉండే ప్రైవేటు పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం అధికంగా ఉండడం విశేషం.


ఓ విద్యా సంస్థ వద్ద ధరలు లేని పుస్తకాలతో నిరసన తెలుపుతున్న ఏఐఎస్ఎఫ్ సభ్యులు

బ్రాండ్ పేరుతో దోపిడీ

కొన్ని బ్రాండెడ్ ప్రైవేటు పాఠశాలలు తమకు అన్ని బ్రాంచ్‌లున్నాయి. ఇన్ని బ్రాంచ్‌లున్నాయి మీ పిల్లలకు ఐఐటిటీఫౌండేషన్, ఐఐఐటీ, ఎన్ఐటీ, స్పోకెన్ ఇంగ్లీషులో అదరగొట్టేస్తాం అంటూ ప్రచారంతో హోరెత్తించి ఆకర్షిస్తున్నారు. స్థానిక ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు సుమారు రూ. 20 వేలు నుండి 30 వేలు ఉంటుంది. పుస్తకాలు పేరుతో మరో రెండు మూడు వేలు ఖర్చు అవుతుంది. బ్రాండెడ్ పాఠశాలల పేరుతో సుమారు రూ. 50 వేలు నుండి 70 వేల వరకూ వసూళ్లు చేస్తున్నారు. కొన్ని ఇంటర్నేషనల్ పాఠశాలలంటూ లక్షలు సైతం వసూళ్లు చేస్తుండడం గమనార్హం. ఇంకా పుస్తకాల పేరుతో అయితే దాదాపుగా మరో రూ. 10 వేలు లాగేస్తుంటారు. ఇవి కాకుండా యూనిఫాం, ఐడీ కార్డు, బెల్టులు ఇలా అన్ని మా వద్దే కొనాలంటూ ఒత్తిడి చేసి దోపిడీ చేస్తున్నారు.

తనిఖీలు చేసి సీజ్ చేస్తున్న అధికారులు

ప్రైవేటు పాఠశాలల్లో ఎక్కడా పుస్తకాలు విక్రయించకూడదని నిబంధనలు ఉన్నాయని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. తల్లిదండ్రుల ఆవేదన, విద్యాసంఘాల సభ్యుల ఫిర్యాదులతో జిల్లా వ్యాప్తంగా విద్యాశాఖ అధికారులు ప్రైవేటు విద్యా సంస్థలను తనిఖీలుచేస్తున్నట్లు చెబుతున్నారు. కొన్ని ప్రైవేటు పాఠశాలల్లో పుస్తకాల విక్రయాలను గుర్తించి సీజ్ చేసినట్లు అధికారులు చెపుతున్నారు. అన్ని పాఠశాలల్లో ఇదే తంతు నడుస్తుండ డంతో చర్యలు చేపడుతున్నట్లు అధికారులు వివరిస్తున్నారు. 80శాతం అధికారపక్షానికి చెందిన నేత ల విద్యాసంస్థలే ఉండడంతో సీజ్‌చేసినా అధికారులు బహిరంగంగా పాఠశాలల పేర్లు, అధికారుల పేర్లు చెప్పడానికి భయపడుతుండడం గమనార్హం.

డిజిటల్ లావాదేవీలు ప్రోత్సహించని వైనం

ఇన్ని లక్షలు కట్టించుకుంటున్నా 90 శాతం విద్యాసంస్థలు చెక్కులు, డిడిలు, డిజిటల్ పేమెంటు ఇలా ఏది అమలు చేయడం లేదు. డిజిటల్ పేమెంట్ తీసుకునేది లేదంటూ తెగేసి చెబుతున్నారు. అంతా నగదు మాత్రమే ఇవ్వాలంటూ దోచుకుంటున్నారు. దూరప్రాంతాల నుంచి నగదుతో రాకుండా డిజిటల్ పేమెంట్ చేద్దామని వచ్చే పేరెంట్స్‌కు అదనపు భారం అవుతుంది. పక్కనే మనీ ట్రాన్స్‌ఫర్ వద్దకు వెళ్లి డబ్బులు తెచ్చుకోండి లేదంటే ఏటీఎంలకు వెళ్లి తెచ్చుకోండని అంటున్నారు. ఏటిఎంలో రోజుకు అంత నగదు ఒకేసారి రాకపోవడంతో మనీ ట్రాన్స్‌ఫర్ సంస్థల వద్దకు వెళ్లి అక్కడ వెయ్యికి పది రూపాయల కమీషన్లు ఇచ్చి నగదు తెచ్చుకుని కట్టుకుంటున్న సందర్భాలు కూడా ఉన్నాయని తల్లిదండ్రులు వాపోతున్నారు.

ఎంఆర్‌పీ ధరలు లేకుండా అమ్మకాలు



ప్రైవేటు విద్యా సంస్థల్లో 9వ తరగతికే నీట్ పుస్తకాలు అందిస్తున్నారు. ఏ పుస్తకాలపైనా ఎంఆర్‌పీ ధరలు ఉండడంలేదు. కొన్ని బడా కార్పొరేట్ విద్యా సంస్థల్లో వర్క్ బుక్స్ 100 పేజీలు ఉన్న నాలుగు పుస్తకాలు రూ. 1600 వసూలు చేస్తున్నారు. వీటి విలువ మార్కెట్లో రూ. 200లు లోపుగానే దొరుకుతున్నాయి. పట్టణంలో నారాయణ విద్యాసంస్థలో పుస్తకాలపై ధరలు లేవు.

– సీహెచ్ సుందర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, పాలకొల్లు

ప్రత్యేక కోచింగ్ అంటూ..



కొన్ని కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఐఐటీ, నీట్ వంటి పోటీ పరీక్షల్లో ప్రత్యేక కోచింగ్ ఇస్తున్నామంటూ రెండో తరగతి నుంచే లక్షల్లో ఫీజులు వసూళ్లు చేస్తున్నారు. చాలా మంది తల్లిదండ్రులు కట్టిన ఫీజుకు రశీదులు అడుగుతున్నా ఇవ్వడం లేదని అనేక ఫిర్యాదులు వస్తున్నాయి. కొందరు తల్లిదండ్రులు ఫీజులు తగ్గించాలని కోర్టులను సైతం ఆశ్రయిస్తున్నారు. పాఠశాలల్లో విక్రయించే పుస్తకాలపై ఎంఆర్‌పీ ధరలు ఉండడం లేదు.

– కె.యామిని దేవిశ్రీ, ఏఐఎస్ఎఫ్, జిల్లా అధ్యక్షురాలు

వైఎస్సార్ సీపీ మండల కమిటీల నియామకం

నరసాపురం: నరసాపురం నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ పట్టణ, మండల, మొగల్తూరు మండల కమిటీలను నియమించారు. పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో కమిటీల నియామకం చేపట్టినట్టు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి మంగళవారం ప్రకటన విడుదల చేశారు. అధ్యక్షుల నియమకం ఇప్పటికే జరగ్గా, మిగిలిన పదవులను తాజాగా భర్తీ చేశారు.

నరసాపురం పట్టణ కమిటీ

పట్టణ ఉపాధ్యక్షులుగా నడపన చిన్ని, ఇంజేటి రవీంద్ర, జనరల్ సెక్రటరీలుగా కొప్పినీటి చత్రపతి శివాజీ, అద్దంకి ఏసు, నిడమోలు ఉమ, సఖినేటిపల్లి సతీష్, సెక్రటరీలుగా శిరిగినీడి వెంకటన్న, గుత్తుల గౌరయ్య, శంగవృక్షం పూర్ణానంద్‌కుమార్, రేఖా రాజేష్, గొల్ల సుజిత్, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా నిల్లిరోతు రాగరాజు, ఎండీ బషీర్, తోట సుబ్బారావు, దేవల పట్టాభి, ఇందుకూరి గవ్వరాజు, చింతాడ నారాయణ, మంగి నర్సింహస్వామిచ ఏలూరి ఏషియా, కొండేటి రామారావు, కస్తూరి శ్రీనివాస్, కొల్లేటి సాంబమూర్తి, కొండ రజనీకుమార్, జిల్లెళ్ల వెంకటేశ్వరరావు, ముచ్చుపల్లి వాసు, తోట నరేష్ కుమార్, మోకా రాజు, బొడ్డు సాయి, పిల్లా శ్రీనివాస్, బొంతు వెంకటేశ్వరరావు, విస్సాకు సత్యనారాయణ, వాటాల కొండరావు, బడే డాలియల్, ముప్పిడి స్వామి, కాళ్లకూరి శ్రీధర్ తదితరులు నియమితులయ్యారు.

నరసాపురం మండల కమిటీ

నరసాపురం మండల ఉపాధ్యక్షులుగా దొండపాటి వెంకట్, ఒడుగు వీరవెంకట సత్యనారాయణ, జనరల్ సెక్రటరీలుగా ఏలూరి కృష్ణాజీ, కంకటాల పెద్దిరాజు, బొడ్డు ఆశీష్‌కుమార్, తాడి లక్ష్మణరావు, సెక్రటరీలుగా పాకా భద్రం, యర్రంశెట్టి తేజ, ఒడుగు శ్రీను, కడలి అబద్దం, మైలాబత్తుల కృష్ణంరాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా పిట్టా సూర్యప్రకాష్, కొట్టు ఏడుకొండలు, దీపాటి శ్రీను, మురాల స్వామి, గుబ్బల రామకృష్ణ, తిరుమాని భూచక్రవర్తి, గుండుబోయిన రామకృష్ణ, చల్లా సత్యనారాయణ, చొప్పల సూర్యప్రకాష్, కైలా వీరవెంకటసత్యనారాయణ, కొల్లాబత్తుల ఆనందరావు, వర్ధనపు సుధాకర్, మామిడిశెట్టి శ్రీనివాసరావు, తిరుమాని నిర్సింహస్వామి, కవురు ఆంజనేయులు, ముద్దాల సురేష్, దొంగ వేణుకృష్ణ, పెదపాటి శ్రీను, పులపర్తి సూర్యనారాయణ, కోడి రఘు, పాలమూర్తి వెంకటేశ్వరరావు, తిరుమాని వెంకటేశ్వరరావు, యడ్లపాటి హర్ష, అంగర చిట్టి మాణిక్యం, మురాల చిన్న, కలిదిండి సత్యనారాయణరాజు, గుబ్బల వెంకటేశ్వరరావు, కవురు మహేష్ తదితరులను నియమించారు.

మొగల్తూరు మండల కమిటీ

మొగల్తూరు మండల ఉపాధ్యక్షులుగా సాధనాల నాగరాజు, కడలి సోమేశ్వరరావు, జనరల్ సెక్రటరీలుగా అయితం యుగేంద్ర, కొల్లాబత్తుల సత్యానందం, కారుమంచి అంబేడ్కర్, పుత్తినేని శ్రీను, సెక్రటరీలుగా ఏలూరుపాడు శ్రీనివాసరాజు, మందా వెంకటరత్నం, కొల్లేటి రామప్రసాద్, బాలం దత్తు, తోటకూరి శివరాజు, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా కొప్పినేటి పురుషోత్తం, దొంగ కృష్ణ, ముప్పల శుక్లాచార్యులు, పొన్నమండ సూరయ్య, నేతల దాసు, కొల్లాటి నాగరాజు, కైలా కృష్ణరాజు, గురుజు చిన్ని, బొడ్డుపల్లి సుబ్బారావు, కుక్కల మణికుమార్, పినిశెట్టి ఫణి, కాసాని రామకృష్ణ, పొన్నపల్లి మోహన్, కారుమూరి సత్యరాజు, సనక ముత్యాలరావు, తెన్నేటి పెద్దిరాజు, కోడి మదన్, రామాని కుటుంబరావు, తొమ్మేటి మహాలక్ష్మీరావు, అందే వెంకటరాయణ, దొంగ శ్రీమన్నారాయణ, తిరుమాని వడ్డికాసులు, కొప్పాడి నాగరాజు, పాలా లక్ష్మణరావు, కుక్కల మోహన్‌రావు, కర్రి సూర్యనారాయణ, మామిడిశెట్టి వీర్రాజు తదితరులకు నియమించారు.

ఆచంట నియోజకవర్గంలో..

వైఎస్సార్‌సీపీ మండల కమిటీల నియామకం

పెనుగొండ: ఆచంట నియోజకవర్గంలో పెనుమంట్ర మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కమిటీని కేంద్ర పార్టీ కార్యాలయం మంగళవారం ప్రకటించారు. మండల ఉపాధ్యక్షులుగా కర్రి సోమిరెడ్డి, కర్రి శ్రీనివాస రెడ్డిలు, జనరల్ సెక్రటరీలుగా గుడాల గోపీకృష్ణ, మండారు వెంకటేష్లు, తాడిపర్తి ప్రశన్నకుమార్‌లను, కోశాధికారిగా దాట్ల రామకృష్ణంరాజు, కార్యదర్శులుగా పాతపాటి శ్రీనివాస రాజు, కేవీ సత్యనారాయణ రెడ్డి, జలం చంద్ర విజయ్ భాస్కర్, కటికతల మేరీ శాంతి రత్నం, నేలపూడి సదామణి, కార్యవర్గ సభ్యులుగా సింకే మనోజ్ కుమార్, అంగర వీర వెంకట నాగరాజు, గుడిమెట్ల శ్రీనివాస ఎల్లా రెడ్డి, వెలగల వెంకట స్వామి రెడ్డిలను నియమించారు.

పోడూరు మండలం

పోడూరు మండల వైఎస్సార్ సీపీ ఉపాధ్యక్షుడిగా జుత్తిగ శ్రీను, జనరల్ సెక్రటరీలుగా రుద్రరాజు రామభద్రరాజు, తొత్తరమూడి వర ప్రసాద్‌లను, కోశాధికారిగా గరగ నాగ సూర్యం, కార్యదర్శులుగా గొలుగూరి శ్రీరామకుమార్ రెడ్డి, కర్ని శివాజీ చక్రవర్తి, బొళ్ల నాగేశ్వరరావులను, కార్యవర్గ సభ్యులుగా బొక్కా చిట్టిబాబు, బొడతాల రవిప్రసాద్, బుడితి భీమారావు, గుబ్బల శ్రీనివాసరావు, గొల్లమందల సత్యనారాయణ, శీలం రాంబాబు, పడాల వెంకట సూర్యనారాయణ రెడ్డి, గుబ్బల శ్రీనివాసు, కుక్కల సూర్యనారాయణ, కేశరకుర్తి బాలాజీ, కేదాసు వినోద్ కుమార్, ఇళ్ల శ్రీనివాస ప్రసాద్, పైడి ఏసుదాసు, పితాని పండు, గంటా నాగరాజు, సదమళ్ల నందనకుమార్‌లను నియమించారు.

పాలకొల్లు నియోజకవర్గంలో..

పాలకొల్లు సెంట్రల్: పాలకొల్లు నియోజకవర్గంలో పట్టణ, యలమంచిలి మండల కమిటీల నియామకం జరిగింది. ఇటీవల పట్టణ అధ్యక్షునిగా కోరాడ శ్రీనివాసరావు, యలమంచిలి మండల అధ్యక్షుడిగా ఉచ్చుల స్టాలిన్‌లను నియమించారు. పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల ప్రకారం పార్టీ కేంద్ర కార్యాలయం కమిటీలను నియమించింది. పాలకొల్లు పట్టణ ఉపాధ్యక్షులుగా దాసరి సత్యనారాయణ, కొరగంజల హనుమంతురావు, జనరల్ సెక్రటరీగా ఉండ్రాజవరపు రవికుమార్, యండం ఆదిలక్ష్మీ, పొట్టిపాటి హరిగోపాల్, రేలంగి శ్రీను, సెక్రటరీలుగా నక్కా చిత్తరంజన్‌దాస్, ఎస్‌వీఎస్ శర్మ, పెంటపాటి కృష్ణ, మాముడూరి మణి, మెంబర్లుగా రేలంగి నరసింహమూర్తి, గడే సూర్యప్రకాష్, సాలా సత్తిబాబు, రాజా విద్యాసాగర్, గేదెల రవి, కుసుమే కిషోర్ కుమార్, దొరకాళిరాజు, నల్లి చిరంజీవి, ఆకుల భవానీ, మెడవల రాజా, తాడి సాయి, నందివాడ దుర్గాప్రసాద్, బొమ్మన నాగేశ్వరరావు, కాండ్రేకుల రాజేశ్వరి, గొర్ల రాంబాబు, పీతాని రామచంద్ర, గుర్రపు రాజు, వాసా దుర్గాభవానీ, త్సవటపల్లి కృష్ణమోహన్, రాపాక శివకుమార్, గుత్తుల బాబి, కోమర్తి రాజగోపాల్, కందికట్ల బ్రహ్మయ్యలను ఎంపిక చేశారు.

యలమంచిలి మండల కమిటీ సభ్యులు

యలమంచిలి మండల ఉపాధ్యక్షులుగా తోట రామకృష్ణ, దొంగ విజయ్‌కుమార్, జనరల్ సెక్రటరీగా చల్లా విశ్వేశ్వరరావు, కొల్లు మాధవరావు, రుద్రరాజు బాల రామకృష్ణ సూర్యనారాయణరాజు, శిరిగినీడి రామకృష్ణ, సెక్రటరీలుగా మామిడిశెట్టి చంద్రరావు, తోట సుబ్బారావు, జల్లి నాగేశ్వరరావు, చుట్టుగుళ్ల అప్పారావు, దేవళ్ల సుబ్బారావు, పోలుకొండ ఎలియా భక్త సింగ్, మెంబర్లుగా రావూరి రామకృష్ణ, మరపర్తి వీర నారాయణరావు, గంధం సత్యకీర్తి, పొన్నమండ ధర్మారావు, కొల్లా వెంకటేశ్వరరావు, శీలం రామరావు, పాటి సత్యనారాయణ, పీతాని కేశవరావు, ఆకుల సూరిబాబు, పాలంకి వెంకటేశ్వరరావు, కొంబత్తుల దుర్గాప్రసాద్, బొండాడ బాపూజీ, అనిశెట్టి ధర్మారావు, దిడ్ల కుమార్, చుట్టుగుళ్ల శ్రీకాంత్, దీపాటి ప్రకాష్, బద్దే రాజ భూషణం, తెన్నేటి శ్రీనివాస్, సరెళ్ల ఆనందరావు తదితరులు నియమితులయ్యారు.

ప్రభుత్వ మోసాలను ప్రజలకు వివరించాలి


యలమంచిలిలో జగన్ అంటే నమ్మకం-చంద్రబాబు అంటే మోసం పుస్తకం విడుదల చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

యలమంచిలి: కూటమి ప్రభుత్వం ఏడాది పాలన మోసాలను ప్రజలకు వివరించాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఉచ్చుల స్టాలిన్ కోరారు. యలమంచిలిలో మంగళవారం ఆయన పార్టీ నాయకులతో కలసి జగన్ అంటే నమ్మకం-చంద్రబాబు అంటే మోసం పుస్తకం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెన్నుపోటు, మోసపు వాగ్దానాలకు పేటెంట్ హక్కు పొందిన రాజకీయ నాయకుడు చంద్రబాబు అన్నారు. ఏడాది పాలనలో సూపర్ సిక్స్‌లో సగం వాగ్దానాలను కూడా అమలు చేయలేదని విమర్శించారు. ఏడాది కాలంలో ఒక్క కొత్త పింఛన్ కూడా మంజూరు చేయలేదని ఆరోపించారు. చనిపోయిన వారి స్థానంలో కొత్త పింఛన్ మంజూరుచేసే తన ట్రేడ్‌మార్క్ పాలనకు మళ్లీ తెర మీదుకు తెచ్చారని విమర్శించారు. అమ్మకు వందనం పథకానికి అర్హత ఉన్నా కూడా 20 శాతం మందికి తప్పుడు కారణాలతో ఎగ్గొట్టారని స్టాలిన్ ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించాలని ఆయన కార్యకర్తలను కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వినుకొండ రవి, ఓదూరి భాస్కరరావు, గుర్రాల వెంకట్రావు, గంధం సత్యకీర్తి, గుడాల సురేష్, దొంగ విజయ్ కుమార్, అడబాల రామ్మోహనరావు, పెచ్చెట్టి రాంబాబు, పాలపర్తి సందీప్, కడిమి బాలరాజు, వీరా ఉమాశంకర్, కుక్కల బాలచంద్రన్, సిర్రా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి


ఆచంట పోలీసులకు పిర్యాదు చేస్తున్న సర్పంచ్‌లు, నాయకులు

పెనుగొండ: సోషల్ మీడియాలో దళిత సర్పంచ్‌లు, సర్పంచ్‌ల భర్తలపై అవమానకరమైన రీతిలో తప్పుడుప్రచారం చేసి, మనోభావాలను దెబ్బతీసిన బైరిశెట్టి ప్రవీణ్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆచంట మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆచంట పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆచంట ఏఎంసీ మాజీ ఛైర్మన్‌గా విధులు నిర్వహించిన తన భార్య సుంకర ఇందిర సీతారామ్‌ను, తనపైనా ఫొటోలు పెట్టి అవమానం కలిగించేలా పోస్టులు పెట్టారన్నారు. ఇదే ఐడీతో మరో ముగ్గురు ఫేక్ ప్రచారం చేస్తున్నారన్నారని ఆరోపించారు. మనోభావాలను దెబ్బ తీసే విధంగా వ్యవహరించిన ప్రవీణ్‌పైనా చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి వారిని ప్రోత్సహిస్తున్న రాజకీయ పార్టీ నాయకులు సిగ్గుతో తలదించుకోవాలని హితవు పలికారు. రాజకీయంగా ఎదుర్కోలేక తప్పుడు ప్రచారం చేయిస్తున్న వారికి త్వరలో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఫిర్యాదు చేసిన వారిలో శేషమ్మ చెరువు సర్పంచ్ జక్కంశెట్టి శ్రీరామ్, వైఎస్సార్ సీపీ నాయకులు కొట వెంకటేశ్వరరావు, గణేషుల సుబ్బారావు, నంబూరి రాజా, పెచ్చెట్టి సత్యనారాయణ, ముత్యాల నాగేశ్వరరావు, నెక్కంటి రామలింగేశ్వరరావు, మన్నే సుబ్బారావు, కుక్కల కిరణ్ కుమార్, వడ్లపాటి అంబేడ్కర్, దొడ్డి వెంకట్రావు, చదలవాడ ముత్యాలరావు, పోలిశెట్టి వనమరాజు, మట్టా చంటి, పూసపాటి కృష్ణ ఉన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన


విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న సీఐ రజనీకుమార్

పాలకొల్లు సెంట్రల్: మహిళలందరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పట్టణ సిఐ కోలా రజనీకుమార్ అన్నారు. మంగళవారం స్థానిక బీఆర్ఎంవీ మునిసిపల్ ఉన్నత పాఠశాలలో బాలికలు, మహిళలపై జరుగుతున్న నేరాలను నియంత్రించే కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులకు చట్టాల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ రజనీకుమార్ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న నేరాలకు సంబంధించి పలు చట్టాలు ఉన్నాయన్నారు. కాని మహిళలు వాటిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవడంలో విఫలమవుతున్నారన్నారు. శక్తి మొబైల్ యాప్‌ను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ లక్ష్మీబాయి, ఏఎస్సై మార్లింగం తదితరులు పాల్గొన్నారు.

వాసవీ శాంతి ధాంలో సామూహిక కుంకుమార్చనలు


పెనుగొండ వాసవీ శాంతి ధాంలో సామూహిక కుంకుమార్చనలు నిర్వహిస్తున్న గుంతకల్లు మహిళలు

పెనుగొండ: అఖిల భారత శ్రీ వాసవీ పెనుగొండ టెంపుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలోని వాసవీ శాంతిధాంలో గుంతకల్లు మహిళలు సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. మంగళవారం ఉదయం ఆలయ ప్రాంగాణంలో గో పూజలు నిర్వహించారు. అనంతరం 102 అడుగుల రుషీ గోత్ర మందిరంలో 92 అడుగుల వాసవీ మాత పంచలోహ విగ్రహానికి పూజలు నిర్వహించారు. ఆలయఅర్చకుడు శిష్టా మణికంఠ ఆధ్వర్యంలో మరకత శిల వాసవీ మాతకు అభిషేకాలు, అర్చనలు చేశారు.

పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి


వెంపలోని సచివాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

భీమవరం అర్బన్: ఏళ్ల తరబడి ప్రజాసేవ చేస్తున్న పంచాయతీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు ఇంజేటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. భీమవరం మండలంలోని వెంప గ్రామంలో సచివాలయంలో పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిజిటల్ అసిస్టెంట్ సైని, ఫిషరీస్ అసిస్టెంట్ మంగాదేవికి సీఐటీయూ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇంజేటి శ్రీనివాస్ మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అందజేయకపోవడంతో పెరిగిపోయిన నిత్యావసర ధరలతో వారి జీవనోపాధి కడు దుర్భరంగా మారిందన్నారు. ప్రభుత్వం టెండర్ల పేరుతో కార్మికుల జీతాలు ఇవ్వకుండా పెండింగ్లో పెట్టి వారి జీవితాలతో ఆటలాడుకుంటుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల వలె ఈఎస్ఐ, పీఎఫ్ గుర్తింపు కార్డులు ఇవ్వాలని టెండర్ల విధానం రద్దు చేసి ప్రభుత్వమే జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చింతాడ సత్యనారాయణ, చిర్ర థామస్, చిలకపాటి పాలు, చానబోయిన కృష్ణారావు, పెనుమత్స వేణుగోపాలకృష్ణంరాజు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ చేరికలపై అవగాహన

నరసాపురం రూరల్: మొగల్తూరు ప్రాజెక్టు పరిధిలోని కొప్పర్రు గ్రామపంచాయతీ పీతలవానీ గరువు అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం పిల్లల కొత్త నమోదులపై తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నల్లి వరలక్ష్మి మాట్లాడుతూ అంగన్‌వాడీల్లో అన్ని వసతులతో ప్రీ స్కూల్ బుక్స్‌తో పాటు పోషకాహారం అందిస్తారన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ పద్మావతి పాల్గొన్నారు.

ప్రైవేట్ విద్యాసంస్థల అక్రమ దందాపై పోరుబాట

నరసాపురం: ప్రైవేట్ విద్యాసంస్థలు ఇష్టానుసారం అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని, నిబంధనలకు విరుద్ధంగా స్కూల్స్‌లోనే పుస్తకాలు విక్రయిస్తూ వేలల్లో ఫీజులు వసూలు చేస్తున్నారని పట్టణ పౌరుల సంక్షేమసంఘం కన్వీనర్ ముచ్చర్ల త్రిమూర్తులు, విద్యార్థులు తల్లితండ్రుల కమిటి కన్వీనర్ సీహెచ్ రాజేష్ అన్నారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రైవేట్ విద్యా సంస్థల అక్రమ దందాను అరికట్టాలని అధికారులను డిమాండ్ చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థల విద్యా వ్యాపారాన్ని అరికట్టడానికి ఉద్యమ కార్యాచరణ కోసం బుధవారం మొగల్తూరు రోడ్డులోని అంబేడ్కర్ భవన్‌లో మధ్యాహ్నం 2 గంటలకు సమావేశం ఏర్పాటు చేసినట్టు చెప్పారు. విద్యార్థుల తల్లితండ్రులు పెద్ద ఎత్తున హాజరై ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

విద్యాసంస్థల సమీపంలో పొగాకు ఉత్పత్తుల విక్రయాలు నిషేధం

నరసాపురం రూరల్: విద్యాసంస్థల సమీపంలో పొగాకు ఉత్పత్తుల అమ్మకాలపై నిషేధం ఉందని నరసాపుర ం రూరల్ సీఐ దుర్గా ప్రసాద్ స్పష్టం చేశారు. మండలంలోని సీతారామపురం గ్రామంలో ఓ విద్యా సంస్థ సమీపంలోని షాపులో విక్రయిస్తున్న సిగరెట్లను సిబ్బందితో కలిసి ఆయన ధ్వంసం చేశారు. ఆయన వెంట మొగల్తూరు ఎస్సై వాసు ఉన్నారు.

వాటర్ కూలర్ అందజేత

పెనుగొండ: శ్రీనగరేశ్వర మహిషాసురమర్దనీ వాసవీ కన్యకపరమేశ్వరి ఆలయానికి అత్తిలి మండలం పాలి గ్రామానికి చెందిన చొప్పెర వెంకటేశ్వరరావు వాటర్ కూలర్ బహూకరించారని ఆలయ ఈవో గుబ్బల రామపెద్దింట్లు రావు తెలిపారు. మంగళవారం ఆలయంలో కూలర్‌ను భక్తులకు అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు.

పారా స్పోర్ట్స్‌పై అవగాహన పెంచుకోవాలి

ఆకివీడు: క్రీడలపై దివ్యాంగులు ఆసక్తి పెంపొందించుకుని ప్రభుత్వ రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పారా స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి వి.రామస్వామి పిలుపునిచ్చారు. పారా స్పోర్ట్స్ చైతన్య యాత్ర మంగళవారం ఆకివీడు చేరుకుంది. స్థానిక పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద యాత్రకు వికలాంగుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు అల్లాడి నటరాజ్, దివ్యాంగులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దివ్యాంగులతో ఆయన మాట్లాడుతూ దివ్యాంగ క్రీడా కారుల కోసం ప్రభుత్వం జారీ చేసిన జీఓ ద్వారా 3 శాతం ప్రభుత్వ ఉద్యోగాలు ఎలాంటి రాత పరీక్షలు లేకుండా విద్యార్హతను బట్టి పొందేందుకు అవకాశం కలిపించారన్నారు. పారా ఒలింపిక్స్, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మెండల్స్ సాధించిన పారా క్రీడాకారులకు కోట్లాది రూపాయల నగదు ప్రోత్సహకాలు ఉన్నాయన్నారు. విశాఖపట్టణంలో పారాస్పోర్ట్స్ కోసం 22 ఎకరాల్లో అత్యాధునిక స్టేడియం నిర్మించడం మంచి పరిణామమన్నారు. వికలాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు అల్లాడి నటరాజ్, విజయనగరం జిల్లా గౌరవధ్యక్షుడు కె.దయానంద్, విశాఖ జిల్లా గౌరవధ్యక్షుడు డాక్టర్ షీతల్ మదన్, నెల్లూరు జిల్లా అధ్యక్షుడు మాల్యాద్రి నాయుడు, సతీష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నటరాజ్‌ను దుశ్శాలువాతో సత్కరించారు.